# వనిత

నవంబర్ 1996

రూ.8/-



## ముఖచిత్రం:



# నీలిమారాజ్

"అందెల రవమిది పదములదా!" అన్నట్లు తన అద్భుత నాట్యంతో రసజ్ఞుల హృదయాలను రంజింపచేసే కళాకారులెందరో. చిన్నతనంలోనే అసమాన ప్రతిభను కనబరిచే వారు కొందరు. అటు వంటి కళాకారిణి కుమారి కాకర్లపూడి నీలిమారాజ్. వెంకట సుబ్బరాజు, అన్నపూర్ణలు నీలిమ తల్లిదండ్రులు. తన అమ్మమ్మగారి ప్రోత్సాహంతో ఎనిమిదవ ఏట నాట్యం అభ్యసించటం మొదలు పెట్టి రెండు సంవత్స రాలలోనే ప్రప్రథమంగా ఆంధ్రా యూనివర్సిటీ అసెంబ్లీ హాలులో ప్రదర్శన ఇచ్చి తొలి ప్రదర్శనలోనే ఆహుతుల మన్ననలందుకొన్న నీలిమ డా॥ వెంపటి చినసత్యం స్థాపించిన కూచిపూడి కళా క్షేత్రంలో చినసత్యం శిష్యురాలు శ్రీమతి బాలకొండలరావు శిష్యరికంలో నాట్యం అభ్యసిస్తోంది.

ప్రముఖ స్థానిక సంస్థలు అయిన బి.హెచ్.పి.వి, కోరమాండల్, ఎన్.ఎస్.టి.ఎల్, హిందుస్థాన్ జింక్, స్టీలు ప్లాంటు మొదలైన చోట్లనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ప్రదర్శనలిచ్చి పలువురి మన్ననల నందుకొన్నది. శ్రీకృష్ణ పారిజాతం, మేనక- విశ్వామిత్ర, చండాలిక మొదలైన నృత్య నాటికలలోని తన నటనా కౌశలంతో, ప్రముఖుల ఆశీస్సులనందుకొన్నది. సత్యభామ, కృష్ణుడు, విశ్వామిత్ర పాత్రలలో ఆమె కనబరిచే ప్రజ్ఞ అద్భుతం.

– పి. శ్యామ్‌ప్రసాద్

ఫోటోలు : బి.కె. అగర్వాల్